# అంబేద్కర్ విగ్రహానికి అవమానం చుట్టూ ఫ్లెక్సీల ఏర్పాటు




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షర న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగింది. పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు కట్టి విగ్రహాన్ని కనబడకుండా చేశారు. విగ్రహం ముందు ఒక ఫ్లెక్సీ ని, కింద భాగంలో మరో ప్రకటన ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో విగ్రహం పూర్తిగా మరుగున పడింది. దీనిపై మేధావులు, దళిత సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజ్యాంగం ద్వారా పదవులు అనుభవిస్తున్న నాయకులకు, దళిత సంఘ నాయకులకు ఈ అవమానం కనబడడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. మహనీయుడి విగ్రహాన్ని ప్రకటనలకు వేదికగా మార్చడం దారుణమని మండిపడుతున్నారు. ఫ్లెక్సీలు కట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, వెంటనే ఫ్లెక్సీలను తొలగించాలని మేధావులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రబీ సీజన్‌పై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యక్ష ప్రసారం

- **జమ్మికుంట కేవీకేలో రైతులకు ప్రసార వీక్షణ**



కరీంనగర్/జమ్మికుంట), సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్: జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని స్థానిక రైతులకు ఆదివారం ప్రత్యక్షంగా చూపించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు పురుష, మహిళా రైతులు ఈ కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు, మార్గదర్శకాలను రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే పంట వంగడాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలని, విత్తనశుద్ధిని తప్పనిసరిగా పాటించాలని మంత్రి సూచించారు. అలాగే నేల పరీక్షల నివేదికల ఆధారంగానే సమతుల్య ఎరువులను వాడాలని, వనరులను పొదుపుగా వాడుకుంటూ సహజ వ్యవసాయం, జల సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రసారం అనంతరం రైతులు ఎదుర్కొంటున్న పలు సందేహాలకు కేవీకే శాస్త్రవేత్తలు తగిన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త, కేంద్రాధికారి, వివిధ విభాగాల విషయ నిపుణులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని భక్తితో జరుపుకోవాలి

- **ఐక్యత, సుఖసంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకుందాం.**
- **మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ విస్తృతంగా చేపట్టాలి.**
- **ఉత్సావాల సందర్భంగా గట్టి బందోబస్తు కల్పించాలి.**
- **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్ - : వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో, సుఖసంతోషాల నడుమ కలిసిమెలిసి జరుపుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో పెద్దఎత్తున ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మండపాల పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, రాత్రి వేళల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భారీ ధర్నా

**రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ వహాబ్ సాహెబ్ నాయకత్వం లో భారీగా తరలివచ్చిన జ్ఞి ఏ సి నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు.**

**జామియా నిజామియా--రాయిదుర్గ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ.**




హైదరాబాద్ / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ -:,:
చారిత్రక, విద్యా మరియు సామాజిక ప్రాధాన్యత కలిగిన జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్--జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్
జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ వహాబ్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది. జె ఎ సి నాయకులు, సభ్యులు, వివిధ రాజకీయ మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు మరియు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణపై ఆందోళన కలిగిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

### జామియా నిజామియా చారిత్రక నేపథ్యం

జామియా నిజామియా 1872 సి ఈ / 1292 హిజ్రీలో హఫీజ్ ముహమ్మద్ అన్వారుల్లా ఫారూఖీ (రహ.) చేత స్థాపించబడిన చారిత్రక విద్యాసంస్థ. శతాబ్దానికి పైగా ఈ సంస్థ విద్య, ధార్మిక అధ్యయనం మరియు సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందిస్తోంది.

జామియా నిజామియాకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులు కేవలం భూములు మాత్రమే కాకుండా, చారిత్రక, విద్యా మరియు సామాజిక ప్రాధాన్యత కలిగిన ఆస్తులని, వాటిని భవిష్యత్ తరాల కోసం పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్

### జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది.

రైదుర్గ్--పన్మక్త ప్రాంతంలోని సర్వే నెంబర్ 83/1లో సుమారు 510.35 గుంటల జామియా నిజామియా వక్ఫ్ భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ భూమిలోని సుమారు 10.63 ఎకరాలు టి జి ఐ ఐ సి వేలం ప్రక్రియలోకి వెళ్లగా, వాటి విలువ సుమారు ?2,889 కోట్లుగా అంచనా వేయబడుతోంది అనివక్ఫ్ స్వభావం కలిగిన ఈ ఆస్తి ద్వారా వచ్చిన లేదా రావాల్సిన చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలు జామియా నిజామియాకే చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఆ నిధులను జామియా నిజామియా విద్యా, సామాజిక, ధార్మిక మరియు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరింది.

### మిగిలిన వక్ఫ్ భూముల రక్షణ అత్యవసరం.

రైదుర్గ్ ప్రాంతంలో మిగిలి ఉన్న సుమారు 500 ఎకరాల వక్ఫ్ భూమిపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి, పూర్తి డిమార్కేషన్ చేయాలని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్
జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది.

భవిష్యత్తులో ఆక్రమణలు, అక్రమ బదలాయింపులు మరియు ఇతర వివాదాలకు అవకాశం లేకుండా మొత్తం వక్ఫ్ భూమికి శాశ్వత బౌండరీ వాల్ నిర్మించాలని కమిటీ కోరింది.

అదేవిధంగా, జామియా నిజామియా వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన ప్రభుత్వ, రెవెన్యూ మరియు వక్ఫ్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భూమి హక్కులు మరియు వక్ఫ్ స్వభావాన్ని స్పష్టంగా నమోదు చేసి, అన్ని సంబంధిత పత్రాలను భద్రపరచాలని కమిటీ డిమాండ్ చేసింది.

జామియా నిజామియా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా స్కిల్ మరియు హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చిందని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్

### జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది.

ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అవసరమైన పరిపాలనా, సాంకేతిక మరియు ఇతర సహకారం అందించాలని, జామియా నిజామియా వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే వనరులను విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం మరియు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా ప్రోత్సహించాలని కమిటీ కోరింది.తెలంగాణలోని అన్ని వక్ఫ్ ఆస్తులపై సమగ్ర సర్వే అవసరం

రైదుర్గ్--జామియా నిజామియా భూముల సమస్యను ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయకుండా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వక్ఫ్ ఆస్తులపై ప్రత్యేక సమగ్ర ప్రభుత్వ సర్వే నిర్వహించాలని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది.

### ప్రతి వక్ఫ్ ఆస్తికి:

- ప్రభుత్వ స్థాయిలో పూర్తి సర్వే నిర్వహించాలి;
- ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి డిమార్కేషన్ చేయాలి;
- భూముల పూర్తి వివరాలను డిజిటల్ రికార్డుల్లో నమోదు చేయాలి;
- పహాణీలు, రెవెన్యూ రికార్డులు, వక్ఫ్ రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను సమగ్రంగా భద్రపరచాలి;
- అన్ని సంబంధిత పత్రాలను తెలంగాణ వక్ఫ్ బోర్డు వద్ద సురక్షితంగా నిర్వహించాలి;
- ఆక్రమణలు, అక్రమ బదలాయింపులు మరియు భవిష్యత్ వివాదాలను నిరోధించేందుకు ప్రత్యేక న్యాయపరమైన రక్షణ కల్పించాలి.

వక్ఫ్ ఆస్తులు సమాజం, విద్య మరియు ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాల్సిన శాశ్వత ఆస్తులని, వాటి రక్షణ కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక, సమర్థవంతమైన మరియు పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేసింది.

జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ. ప్రధాన డిమాండ్లు

1. జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల టి జి ఐ ఐ సి వేలం ద్వారా వచ్చిన లేదా రావాల్సిన సుమారు ?2,889 కోట్ల మొత్తాన్ని జామియా నిజామియా ఆధీనంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలి.
2. మిగిలి ఉన్న సుమారు 500 ఎకరాల వక్ఫ్ భూమిపై తక్షణమే ప్రభుత్వ సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి, పూర్తి డిమార్కేషన్ చేయాలి.
3. వక్ఫ్ భూముల శాశ్వత రక్షణ కోసం పూర్తి స్థాయి బౌండరీ వాల్ నిర్మించాలి.
4. జామియా నిజామియా వక్ఫ్ ఆస్తులను ఆక్రమణలు, అక్రమ బదలాయింపులు మరియు ఇతర నష్టాల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ మరియు శాశ్వత చర్యలు చేపట్టాలి.
5. జామియా నిజామియా ప్రతిపాదించిన స్కిల్ మరియు హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన పరిపాలనా, సాంకేతిక మరియు ఆర్థిక సహకారం అందించాలి.
6. వక్ఫ్ భూముల ద్వారా వచ్చే చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలను జామియా నిజామియా విద్యా, సామాజిక, ధార్మిక మరియు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి.
7. జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల అంశాన్ని తెలంగాణ శాసనసభలో చర్చకు తీసుకువచ్చి, వక్ఫ్ ఆస్తుల రక్షణపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి.
8. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వక్ఫ్ ఆస్తులకు సమగ్ర ప్రభుత్వ సర్వే మరియు డిమార్కేషన్ నిర్వహించి, వాటికి సంబంధించిన అన్ని పత్రాలను తెలంగాణ వక్ఫ్ బోర్డు వద్ద భద్రపరచాలి. వక్ఫ్ ఆస్తులకు ప్రత్యేక న్యాయపరమైన రక్షణ కల్పించి, వాటి ప్రయోజనాలు పూర్తిగా సమాజానికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
9. మీమ్ టీవీ ప్రతినిధులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, వారిపై ఎలాంటి వేధింపులు లేదా బెదిరింపులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

### చారిత్రక వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణ అనేది కేవలం ఒక సంస్థకు సంబంధించిన సమస్య కాదని, ఇది విద్య, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, చారిత్రక వారసత్వం మరియు భవిష్యత్ తరాల హక్కులకు సంబంధించిన అంశమని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ. నాయకులు పేర్కొన్నారు.

పార్టీలకు, వర్గాలకు అతీతంగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.

జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం శాంతియుత, ప్రజాస్వామ్య మరియు న్యాయబద్ధమైన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ స్పష్టం చేసింది.

### ధర్నాలో పాల్గొన్న ప్రముఖులు

1. జనాబ్ అబ్దుల్ వహాబ్ -- జె ఎ సి కన్వీనర్
2. జనాబ్ అమ్జదుల్లా ఖాన్ టి ఎస్ ఎం హెచ్ పి ఎస్
3. జనాబ్ ఖాజా బిలాల్
4. జనాబ్ అబ్రార్ హుస్సేన్ ఆజాద్ -- టి ఎస్ ఎం హెచ్ పి ఎస్
5. మొహమ్మద్ వసీమ్ --
6. జనాబ్ సైఫుల్లా ఖాన్ --
7. మొహమ్మద్ ముస్తఫా -- టి ఎస్ ఎం హెచ్ పి ఎస్
8. అబ్దుల్ వజీద్ -- టి ఎస్ ఎం హెచ్ పి ఎస్
9. మొహమ్మద్ అబ్బాస్
10. ముజాహిద్ హష్మీ
11. ముజాహిద్
12. మొహమ్మద్ సత్తార్
13. మొహమ్మద్ మొయిన్
14. మాన్సూర్ షా
15. అలీమ్ ఖాన్ ఫల్కీ
16. అలీ బాక్రీ -- మాజీ చైర్మన్
17. హబీబ్ ఒమర్
18. అద్నాన్ ఖమర్
19. ఆసియా నబీహా
20. అన్వర్ ఖాన్ -- ప్రొఫెసర్
21. జైనుద్దీన్ హుస్సామీ
22. ఖాజా బల్లాల్ 23. మౌలానా షఫీ మసంఢీ
24. ఖలీదా పర్వీన్
25. సఫియా . అని

జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఢ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో తెలియజేశారు.

# భాన్సింగ్ ఆధ్వర్యంలో హాజీ రంజాన్ ఖాన్‌కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్-:
హజ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని వచ్చిన ప్రముఖ వ్యాపారకవేత్త హాజీ మహమ్మద్ రంజాన్ ఖాన్ కు కొత్తగూడెం శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో ఘనంగా భాన్సింగ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ ఇస్లాంలోని ఐదు మూల స్తంభాల్లో హజ్ యాత్ర ఒకటి అని స్తోమత కలిగిన



ప్రతి ఒక్క ముస్లిం హజ్ యాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజీ రంజాన్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్నికులాలు మతాలు వేరైనా మానవజాతి ఒకటేనని చక్కటి కార్యక్రమం నిర్వహించిన భాన్సింగ్ కి మరియు పెద్ద బజారు మార్వాడి సోదరులకు నయీం ఖురేషి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమల్ సింగ్, కళ్యాణ్ సింగ్, అర్జున్ సింగ్, బలరాంజి, మద్రంజి, బీక్సింగ్, శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలి





- గణేష్ నిమర్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్.

భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ –: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని గణేష్ నిమర్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని యెర్రా కామేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించినట్టు అవుతుందని సహజ మట్టితో రూపొందించిన విగ్రహాలను నవరాత్రులలో పూజించి అనంతరం జల వనరులలో నిమర్జనం చేయడం ద్వారా జల వనరులకు ఎలాంటి ముప్పు వాటిల్లదని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో జల కాలుష్యం,వాయు కాలుష్యం హాని కలిగిస్తుందని, రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలను పూజించడం ద్వారా ఏర్పడే దుష్ప్రభావాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని,భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు పలివేల. సాంబశివరావు, పశుమర్తి. అనంతం, దారా. ధీరజ్, వేముశెట్టి. శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- మట్టి విగ్రహాలతోనే ప్రకృతికి మేలు.
- కాలుష్య రహిత పండుగలు జరుపుకోవాలి.
- ఆర్యవైశ్య మహాసభ కృషి అభినందనీయం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ –: : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, లోతువాగు గ్రామ పంచాయతీలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య యువజన, మహిళా విభాగాల ఆధ్వర్యంలో ఆదివారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమై జీవకోటికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వకాలం నుంచీ వస్తున్న సంప్రదాయాల ప్రకారం మట్టితో చేసిన విగ్రహాలనే పూజించి నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని సూచించారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రకృతికి హాని కలగకుండా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన ఆర్యవైశ్య మహాసభ, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలంతా కాలుష్య రహిత పండుగలను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దారా ధీరజ్, పాషా, బిల్లా, ఈసం రాములు, సంగం రవీందర్, నితిన్, శ్రీధర్, శ్రీకాంత్, అదర్ల శ్రీకాంత్, బోయిన శివ, బోయిన ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అందుకున్న అజ్మీర సురేష్ నాయక్‌కు అభినందనలు

- ఎన్ ఎస్ యూ ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నూతన బాధ్యతలు అందుకున్న అజ్మీర సురేష్ నాయక్‌కు ఘన సన్మానం.
- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ –:: ఎన్ ఎస్ యూ ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు అందుకున్న అజ్మీర సురేష్ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు గారు మాట్లాడుతూ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న అజ్మీర సురేష్ నాయక్‌కు వరుసగా రెండోసారి ఎన్ ఎస్ యూ ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు లభించడం అభినందనీయమని అన్నారు. నూతన బాధ్యతల్లో ఆయన మరింత విజయవంతంగా రాణించాలని, విద్యార్థి సమస్యలపై మరింత చురుగ్గా పనిచేస్తూ ఎన్ ఎస్ యూ ఐ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అజ్మీర సురేష్ నాయక్ గతంలో నిర్వహించిన బాధ్యతలను గుర్తుచేస్తూ, విద్యార్థులు మరియు యువత సమస్యలపై ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నాగా సీతారాములు పేర్కొన్నారు. మరోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత అవకాశాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి వరుసగా రెండోసారి ఎన్ ఎస్ యూ ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అందించిన పార్టీ పెద్దలకు, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర నాయకత్వానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

తనకు లభించిన ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా విద్యార్థుల పట్ల తనకున్న బాధ్యతగా భావిస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి విద్యార్థికి అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి, యువతకు మెరుగైన అవకాశాల కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం చూపిన మార్గంలో నడుస్తూ ఎన్ ఎస్ యూ ఐ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరింత బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అజ్మీర సురేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా తనను ఆత్మీయంగా సన్మానించి, నూతన బాధ్యతలపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు కి అజ్మీర సురేష్ నాయక్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అజ్మీర సురేష్ నాయక్ కూడా నాగా సీతారాములు ని శాలువాతో ఘనంగా సన్మానించి, ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతు రావు, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబీత్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు బానోత్ శ్రీధర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా అందజేత







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 13 /అక్షరం న్యూస్:

సత్తుపల్లి బ్రాంచ్ నందు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు బీమా అందజేయడం జరిగింది... ములకలపల్లి మండలం రాజుపేట గ్రామానికి చెందిన గుంజ ఆదినారాయణ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ 50000/- రూ తీసుకోవడం జరిగింది.. తీసుకున్న ఆరు నెలల సమయంలోనే గుండెపోటుతో వ్యక్తి మృతి చెందడం జరిగింది కావున వారి కుటుంబానికి చెందిన నామిని గుంజ నాగమణి గారికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు అక్షరాల 806403/- లక్షల రూపాయలు చెక్కు రూపంలో నామినీకి ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ జి ఎం సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అనేది తప్పనిసరిగా ఉండాలి.. కుటుంబ ఆర్థిక భద్రతకు బీమా అవసరం జీవితంలో ఎప్పుడు ఎలాంటి అనుకోని పరిస్థితులు ఎదురవుతాయో చెప్పలేమని, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు జీవిత బీమా ఎంతో అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ సభ్యుల భవిష్యత్ అవసరాలు, పిల్లల విద్య, కుటుంబ నిర్వహణ తదితర ఖర్చులకు బీమా ఆర్థికంగా అండగా నిలుస్తుందని వివరించారు. అలాగే భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా బీమా పథకాలను ఎంచుకోవడం, పాలసీ నిబంధనలు మరియు ప్రయోజనాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే పాలసీ తీసుకోవడం ముఖ్యమని సూచించారు. బీమాను కేవలం పెట్టుబడిగా కాకుండా కుటుంబానికి ఆర్థిక రక్షణ కవచంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, డీఎం భరత్, మేనేజర్ శ్రీనివాసరావు, ఎంప్లయర్ నరేష్ , వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు , ఏజెంట్ లు రవి, వెంకటరమణ, చంద్రకళ, రామారావు, సురేష్, బిక్షం, నరేష్, ఖాదర్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...



# సాయుధ పోరాట త్యాగాలు చిరస్మరణీయం

- చరిత్రను వక్రీకరించే కుట్రలను తిప్పికొడదాం.
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్ –: : వీరోచిత తెలంగాణ సాయుధ పోరాట త్యాగాలు చిరస్మరణీయమని, కమ్యూనిస్టుల రక్తతర్పణంతోనే నిజాం నిరంకుశ పాలన అంతమైందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సిపిఐ కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాతకొత్తగూడెం సెంటర్లో సాయుధ పోరాట వారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత ఎర్రజెండాను ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ విముక్తి కోసం, భూమి, భుక్తి కోసం నాలుగు వేల మందికి పైగా అమరులై రక్తతర్పణం చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదేనని స్పష్టం చేశారు. నాటి పోరాటంలో కనీస పాత్ర లేని మతోన్మాద కాషాయ శక్తులు నేడు చరిత్రను మత కోణంలో వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజల ఐక్యతతో సాగిన చారిత్రక విప్లవాన్ని వక్రీకరించే కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని, అమరుల ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, భూక్య శ్రీనివాస్, పట్టణ నాయకులునిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, తెల్లాకుల భాస్కర్, మల్లేష్, రవికిరణ్, కాశి, నాగరాజు, సాంబిరెడ్డి, కార్పొరేటర్ నాగలక్ష్మి మంగ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గుర్రం జయసుధ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్–:

?భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గుర్రం జయసుధ మండల ప్రజలకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను అభినందించారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, దైవభక్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పండుగ వేళ ప్రజలతో మమేకమై వేడుకల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. విఘ్నేశుని దయతో మండలంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## మట్టి గణపతులు పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

•మట్టి గణపతుల ప్రతిష్టాపన అన్ని విధాల శ్రేష్ఠం

•రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ –:

మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని నినాదానికి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని రసాయనాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణానికి భంగం కలిగించినవారవుతమని వాటికి బదులు మట్టి విగ్రహాలను వాడాలని ప్రతీ ఒక్కరూ ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జె.రవీందర్ సేవలు చిరస్మరణీయం

•సంతాప సభలో బాల్క సుమన్.

•వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ట్రేడ్ యూనియన్ నాయకుల నివాళులు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 12/ అక్షరం న్యూస్–:

మందమర్రి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు జె. రవీందర్ సేవలు చిరస్మరణీయమని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నాయకులు స్వర్గీయ జె. రవీందర్ సంతాప సభను నిర్వహించారు. సంతాప సభకు బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరై జె. రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పాత్రికేయులు అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని జె.ఆర్ సేవలను స్మరించుకున్నారు.

### కేటీఆర్ సంతాప సందేశం.

బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తరఫున బాల్క సుమన్ రవీందర్ అన్న కుటుంబ సభ్యులకు సంతాప సందేశాన్ని అందించారు. తెలంగాణ ఉద్యమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నిర్మాణంలో, సింగరేణి కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటంలో రవీందర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఇక మన మధ్య లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి, మందమర్రి ప్రజలకు తీరని లోటన్నారు. జె. రవీందర్ తో నాకు ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదనీ. ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తి, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత మనందరికీ ఆదర్శమన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని కోరుకుంటున్నాను. జె. రవి అన్న నీ సేవలు చిరస్మరణీయం.నీ ఉద్యమ స్ఫూర్తి మాకు ఎప్పటికీ మార్గదర్శకం.జోహార్ రవి అన్న అని సందేశం పంపించారు.



# మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ





• వినాయక చవితిని భక్తితో జరుపుకుందాం.
• ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకాన్ని వీడాలి.
• ప్రకృతి సమతుల్యత కాపాడడం అందరి బాధ్యత.
• మట్టి వినాయకులను పూజించి ఆదర్శంగా నిలవాలి.
• కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ సెప్టెంబర్ 13 / అక్షరం న్యూస్ –మట్టి విగ్రహాలను పూజించడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరూ బాధ్యతగా మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కొత్తగూడెం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమై జీవరాశులకు ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి ఎటువంటి హాని కలగకుండా సాంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. కార్పొరేషన్ చేపట్టిన ఈ మట్టి విగ్రహాల పంపిణీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ హిత పద్ధతులను పాటించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగడప పద్మ, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, బోయిన విజయ్ కుమార్, శాంతిప్రియ, శహెరా అహ్మద్, ధనలక్ష్మి, నాగలక్ష్మి, హరిత, దర్గయ్య, హిమశ్రీ, దాసరి శ్రీనివాస్, కళావతి, స్థానికులు సత్యనారాయణాచారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# త్వరలోనే దళిత బంధు నిధులు విడుదల ప్రక్రియ ప్రారంభిస్తాం వొడితల ప్రణవ్





•దళితులకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ..
• దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాం.
• దళిత స్పీకర్ పై మాటలు,శుద్ధిపేరుతో బీఆర్ఎస్ చేస్తున్న రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు.
• జమ్మికుంట పట్టణంలో కీలక ప్రకటన చేసిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్

కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్:

దళితబంధు పథకం విషయంలో ఇక్కడ ఇంచార్జిగా ప్రణవ్ మంత్రులను,ఇంచార్జి మంత్రులను కలిసి నిధులు విడుదల అయ్యేందుకు కృషి చేస్తున్నాడని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు.ఆదివారం నాడు జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్స్ లో మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిత్యం కృషి చేస్తుందని,ఎస్సీ వర్గీకరణ కోసం ఏ పార్టీ చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని అన్నారు.దళిత స్పీకర్ గా ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతదూషణ,తర్వాత వారు తిరిగిన ప్రాంతాన్ని పసుపునీటితో శుద్ధిచేయడం లాంటివి సమాజంలో ఎలాంటి పరిస్థితిని బీఆర్ఎస్ సృష్టిస్తుందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు.గత ప్రభుత్వంలో ఆనాడు ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకం లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఇవ్వకుండా వారిని రాజకీయాల్లో ఓట్ల కోసం వాడుకున్నారని,ఓట్లతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8వేల చిల్లర పై చిలుకు ఉన్న దళితబంధు లబ్ధిదారులను 2025లో గ్రౌండింగ్ ప్రక్రియను మరల చేపట్టి అయిదువేల వరకు తీసుకువచ్చామని,వాటిని ఆపాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వం నిధుల విడుదలకు సిద్ధంగా ఉందని ఆ దిశగా ముందుకు వెళుతున్నామని,త్వరలోనే ఆ ప్రక్రియ చేపడతామని శుభవార్త తెలిపారు.ఈ ప్రకటనతో దళిత బంధు లబ్ధిదారుల్లో సంతోషం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టీచర్స్ హబ్ ఇండియా అవార్డు అందుకున్న వెల్డి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గణేష్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 13 : వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ జాతీయ స్థాయి టీచర్స్ హబ్ ఇండియా అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ లో ని గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఆదివారం కందగట్ల గణేష్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ తో పాటు ప్రముఖ తెలుగు పెదబాలశిక్ష రచయిత గాజుల సత్యనారయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల సత్యనారయణ చేతుల మీదుగా కందగట్ల గణేష్ టీచర్స్ హబ్ ఇండియా అవార్డు అందుకున్నాడు. జాతీయ స్థాయిలో టీచర్స్ హబ్ ఇండియా అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. కందగట్ల గణేష్ కు జాతీయ స్థాయి అవార్డు లభించడం పట్ల వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తో పాటు సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ



చొప్పదండి /కరీంనగర్ సెప్టెంబర్ 13 (అక్షరం న్యూస్ )చొప్పదండి లయన్స్ క్లబ్ అద్యక్షులు వల్లాల జగన్ అద్వర్యంలో భక్తులకు మట్టి వినాయకులు పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ కోశాధికారి కొల్లూరి ఆనందంలు మాట్లాడుతుప్రకృతి మన ప్రేమ మట్టి వినాయకులు మన భవిష్యత్తని అన్నారు.అద్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాము మాట్లాడుతు కాలుష్య నివారణ లో బాగంగా ప్రతి సంవత్సరం లయన్స్ క్లబ్ మట్టి వినాయకులు ఉచితంగా భక్తులకు పంపిణి చేస్తున్నదని చెప్పారు. మట్టి వినాయకులకు సహకరించిన పెద్ది ఆంజనేయులు-మాధవి దంపతులు మరియు లయన్స్ క్లబ్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాము, డీసీస్ వల్లాల క్రిష్ణహరి, డిస్ట్ కొల్లూరి ఆనందం, మహేశుని మల్లేశం జేడీసీస్ , కొల్లూరి జితేందర్ జేడీసీటీ , మైక్రో మెంబర్స్ తొడుపునూరి లక్ష్మయ్య, పెద్దిలక్ష్మికాంతం, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, పాత శ్రీనివాస్, మామిడి రాజేష్ పవార్, కోడూరి క్రిష్ణమూర్తి, పెద్ది మురళికృష్ణ, ఇప్పనపల్లి తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేయడం, తాగడంలో చాలా మంది చేసే తప్పులు ఇవే




విరేచనాలు వచ్చినప్పుడు శరీరంలో నీరు, లవణాలు వేగంగా తగ్గిపోవడంతో డీహైడ్రేషన్ ముప్పు ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని నివారించేందుకు నోటి ద్వారా తీసుకునే రీహైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) ఎంతో ప్రభావవంతమైన, తక్కువ ఖర్చుతో లభించే చికిత్సగా ఉపయోగపడుతుంది. అయితే ఓఆర్ఎస్ ఇచ్చామని చెబుతున్నప్పటికీ కొందరి ఆరోగ్యం ఎందుకు మెరుగుపడడం లేదన్నది వైద్యులు తరచూ ఎదుర్కొనే ప్రశ్న. చాలా సందర్భాల్లో సమస్య ఓఆర్ఎస్‌లో కాకుండా దాన్ని సరైన పద్ధతిలో తయారు చేయకపోవడం, తీసుకోకపోవడం లేదా నిల్వ చేయడంలోనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఓఆర్ఎస్ సాధారణ నీరు లేదా ఉప్పు, చక్కెర కలిపిన పానీయం కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్‌లో గ్లూకోజ్, అవసరమైన ఎలక్ట్రోలైట్లు కచ్చితమైన నిష్పత్తిలో ఉంటాయి. చిన్నపేగులో సోడియం, గ్లూకోజ్ కలిసి శోషణకు గురయ్యే సహజ ప్రక్రియను ఇది ఉపయోగించుకుంటుంది. దాంతో విరేచనాల సమయంలో శరీరం కోల్పోయిన నీరు, లవణాలు సమర్థవంతంగా తిరిగి శరీరంలోకి చేరుతాయి. ఇందులోని పదార్థాల సమతుల్యతను మార్చితే ద్రావణం ప్రభావం తగ్గడమే కాకుండా కొన్ని సందర్భాల్లో హానికరంగా కూడా మారే అవకాశం ఉంటుంది.+

### ద్రావణ రూపంలోనూ..

ఓఆర్ఎస్ పొడి రూపంలోనే కాకుండా నేరుగా తాగేందుకు సిద్ధంగా ఉన్న ద్రావణం రూపంలో కూడా లభిస్తుంది. సిద్ధంగా లభించే ఓఆర్ఎస్‌లో తయారీకి సంబంధించిన పొరపాట్లకు అవకాశం ఉండదు. అలాగే నీటి కలుషితంపై ఆందోళన కూడా తక్కువగా ఉంటుంది. తయారు చేయాల్సిన అవసరం లేకపోవడంతో ఇది సౌకర్యవంతంగా ఉండడంతోపాటు రుచి మెరుగ్గా ఉండటం వల్ల కొందరు సులభంగా తీసుకునే అవకాశం ఉంటుంది. పొడి రూపంలోని ఓఆర్ఎస్ ఉపయోగించినప్పుడు మాత్రం ప్యాకెట్‌పై సూచించిన విధానాన్ని కచ్చితంగా పాటించడం చాలా ముఖ్యం. ఓఆర్ఎస్ తయారీలో అత్యంత సాధారణంగా జరిగే పొరపాటు నీటి పరిమాణాన్ని తప్పుగా కలపడం. సూచించిన దానికంటే తక్కువ నీటిని కలిపితే ద్రావణం మరీ గాఢంగా మారుతుంది. దాంతో శరీరంలోకి అధిక మొత్తంలో లవణాలు వెళ్లి డీహైడ్రేషన్ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. మరోవైపు ఎక్కువ నీటిని కలిపితే ద్రావణం పలుచబడిపోయి శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్లను తగినంతగా భర్తీ చేయలేకపోతుంది. అందువల్ల ఓఆర్ఎస్ ప్యాకెట్‌పై సూచించిన కచ్చితమైన పరిమాణంలోనే శుభ్రమైన, సురక్షితమైన తాగునీటిలో కలపాలి. నీటి భద్రతపై అనుమానం ఉంటే నీటిని మరిగించి చల్లార్చిన తర్వాత ఉపయోగించడం మంచిది్రూాష్ట్రఎంఊఎం

### విభజించకూడదు..

ఒక ప్యాకెట్ ఓఆర్ఎస్ పొడిని సగానికి విభజించి వాడటం కూడా సరైన పద్ధతి కాదు. చిన్న పరిమాణంలో నీటికి ప్రత్యేకంగా తయారు చేసిన సింగిల్ యూజ్ ప్యాకెట్లు ఉంటే మాత్రమే వాటిని సూచించిన పరిమాణంలో ఉపయోగించాలి. సాధారణంగా ప్రతి ప్యాకెట్ ఒక నిర్దిష్ట పరిమాణంలో నీటిలో కలపడానికి తయారవుతుంది. అందులో కొంత పొడిని మాత్రమే తీసుకుని మిగతాదాన్ని తర్వాత ఉపయోగించడం వల్ల పదార్థాల నిష్పత్తి మారే అవకాశం ఉంటుంది. భారతీయ వినియోగదారులు పొడి ఓఆర్ఎస్‌ను తయారు చేసే విధానంపై నిర్వహించిన అధ్యయనాలు కూడా నీటి పరిమాణాన్ని సరిగ్గా కొలవకపోవడం, రుచికి అనుగుణంగా తయారు చేయడం వంటి కారణాలతో ద్రావణంలో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు సూచించాయి. ఓఆర్ఎస్‌ను ఒకేసారి ఎక్కువ మొత్తంలో తాగించడం కంటే కొద్దికొద్దిగా, తరచూ ఇవ్వడం ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు లేదా వాంతులు అవుతున్నవారికి చిన్న చిన్న మోతాదుల్లో ఇవ్వడం మంచిది. ఓఆర్ఎస్ తాగిన వెంటనే వాంతి వచ్చినా పూర్తిగా ఆపేయాల్సిన అవసరం లేదు. కొద్దిసేపు విరామం ఇచ్చి, ఆ తర్వాత మరింత తక్కువ పరిమాణంలో మళ్లీ ఇవ్వవచ్చు. విరేచనాల వల్ల నిరంతరం కోల్పోతున్న నీరు, ఎలక్ట్రోలైట్లను క్రమంగా భర్తీ చేయడమే దీని ఉద్దేశం. పిల్లలకు ఒక టీస్పూన్ లేదా కప్పుతో తరచూ ఇవ్వవచ్చు.

# మద్నూర్ కేంద్రంలోని లక్కీ షాప్ లో మట్టి వినాయకులు





మద్నూర్ / సెప్టెంబర్ 13 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ లో కోల్ కత గంగా మట్టి తో ఆకర్షనియమైన విగ్రహాల తయారీ చేసి డగే కంప్లెక్స్ ఎదురుగా ఉన్నటువంటి లక్కీ షాప్ లో ఆకర్షనియమైన గణపతులు అందుబాటులో ఉన్నాయని షాప్ యజమాని విజయ్ తెలిపారు.వినాయక చవితి పండుగ నేపథ్యంలో పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా కోల్‌కతా నుంచి తీసుకువచ్చిన గంగా మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ ఏడాది కూడా మట్టి విగ్రహాలకు భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.మద్నూర్‌లో ప్రత్యేకంగా 3 అడుగుల నుంచి 6 అడుగుల వరకు వివిధ పరిమాణాల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. భక్తుల అభిరుచికి అనుగుణంగా వివిధ రకాల రంగులు, ఆకర్షణీయమైన డిజైన్లు, విభిన్న ఆకృతులతో విగ్రహాలను రూపొందిస్తున్నారు. దీంతో చిన్న విగ్రహాల నుంచి పెద్ద విగ్రహాల వరకు భక్తులకు తమకు నచ్చిన విగ్రహాన్ని ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తోంది.మద్నూర్‌తో పాటు జుక్కల్, బిచ్కుంద ప్రాంతాల నుంచి, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా ప్రజలు మద్నూర్‌కు వచ్చి మట్టి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సమీపించే కొద్దీ మట్టి విగ్రహాలకు డిమాండ్ పెరుగుతుండటంతో స్థానిక తయారీదారులు ముందుగానే విగ్రహాల తయారీని ప్రారంభిస్తున్నారు.మట్టి వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో పాటు పర్యావరణానికి హాని కలిగించే పదార్థాల వినియోగాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని తయారీదారులు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చే వారు చెబుతున్నారు. అందువల్ల వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరుతున్నారు.పర్యావరణహిత వినాయకుడు -- మన ఆరోగ్యానికి, మన ప్రకృతికి మేలు.

# ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం కొత్త టెక్నాలజీపై పూర్తిగా ఆధారపడవచ్చా

ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం వేగంగా పెరుగుతోంది. వైద్య చిత్రాలను విశ్లేషించడం నుంచి రోగ నిర్ధారణకు సహాయం చేయడం వరకు అనేక పనులను వేగంగా పూర్తి చేయగల సామర్థ్యం ఏఐకి ఉంది. అయితే ఏఐ సాధనాలు అందిస్తున్న ప్రయోజనాల వెనుక కొన్ని పరిమితులు, అదనపు ఖర్చులు, చట్టపరమైన బాధ్యతలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఒక పరీక్షలో తప్పుగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులను అనుమానితులుగా గుర్తించడం, ఏఐ ఫలితాలను వైద్యులు తప్పనిసరిగా పరిశీలించాల్సి రావడం, వ్యవస్థను కొనసాగించేందుకు అయ్యే ఖర్చు వంటి అంశాలు రోగులకు, వైద్యులకు కొత్త సవాళ్లుగా మారుతున్నాయి. రేడియేషన్ చికిత్సకు ముందు నిర్వహించే సీటీ స్కాన్‌లో చికిత్స అందించాల్సిన కణజాలం, రక్షించాల్సిన అవయవాలను వైద్యులు ఒక్కో చిత్రాన్ని పరిశీలిస్తూ గుర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను ఆటోమేటిక్‌గా చేయడానికి ఏఐ ఆధారిత చిత్ర విశ్లేషణ సాధనాలను రూపొందించారు. అయితే వాస్తవ వైద్య పరిస్థితుల్లో అనేక ఏఐ సాధనాలు ప్రచారంలో చెప్పినంత స్థాయిలో పనిచేయడం లేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. చిత్రాన్ని చదవడంలో ఏఐ సహాయపడినా, రోగి మొత్తం పరిస్థితిని అర్థం చేసుకుని చికిత్స నిర్ణయం తీసుకోవడం మాత్రం అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు.

### కచ్చితత్వం ఎంత..

ఏఐ సాధనాల విషయంలో ఎక్కువగా ప్రచారం పొందుతున్న అంశాల్లో ఒకటి వాటి కచ్చితత్వం. సాధారణంగా రేడియాలజిస్టులు స్కాన్‌లోని గాయాలను గుర్తించగలుగుతారు. అయితే శిక్షణ పొందిన వైద్య నిపుణుల సంఖ్య తక్కువగా ఉన్న చోట్ల వారికి సహాయపడేందుకు ఏఐ ఉపయోగపడుతుందన్న ఆలోచనతో ఇలాంటి సాధనాలు అభివృద్ధి చెందాయి. 2021లో క్షయవ్యాధి నిర్ధారణ కోసం ఛాతీ ఎక్స్‌రేలను పరిశీలించి అనుమానాస్పద చిత్రాలను గుర్తించే కంప్యూటర్ ఆధారిత సాంకేతికతను ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సిఫార్సు చేసింది. అయితే ఒక పరీక్ష ఎంతమందిని గుర్తిస్తుందన్నదే కాకుండా, ఆరోగ్యంగా ఉన్న వారిని అనవసరంగా అనుమానితులుగా గుర్తించకుండా ఉండడం కూడా ఎంతో ముఖ్యం. లిమాలోని ఒక ఆసుపత్రిలో విస్తృతంగా ఉపయోగించే ఛాతీ ఎక్స్‌రే ఏఐ సాధనంపై జరిగిన అధ్యయనంలో సున్నితత్వం 0.91గా ఉండగా, ప్రత్యేకత 0.32గా నమోదైంది. అంటే క్షయవ్యాధి ఉన్న 10 మందిలో సుమారు 9 మందిని గుర్తించినప్పటికీ, వ్యాధి లేని వారిలో దాదాపు మూడింట రెండొంతుల మందిని కూడా అనుమానితులుగా గుర్తించే పరిస్థితి ఏర్పడింది. అలాంటి వ్యక్తులకు మళ్లీ ఎక్స్‌రే, కఫ పరీక్ష వంటి అదనపు పరీక్షలు అవసరమవుతాయి. భారత్ వంటి దేశాల్లో దీనివల్ల ఒక రోజు కూలి కోల్పోవడం వంటి అదనపు భారాలు కూడా పడతాయి. అయితే ఒక జిల్లాలో వెయ్యి మందిని పరీక్షించినప్పుడు ఇలాంటి తదుపరి పరీక్షల వల్ల అయ్యే ఖర్చు ఎంత అన్నదానిపై స్పష్టమైన సమాచారం ఇంకా అందుబాటులో లేదు.




### తక్కువ స్థాయిలోనే వైద్య పరీక్షలు..

భారత్‌లో ఏఐ ఆధారిత స్క్రీనింగ్ అవసరాన్ని నిర్ణయించే ముందు దేశంలో ఇప్పటికే ఉన్న స్క్రీనింగ్ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా అందరికీ మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించే కార్యక్రమం ప్రస్తుతం లేదు. జాతీయ విధానం ప్రకారం ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆరోగ్య కార్యకర్త ద్వారా రొమ్ములను శారీరకంగా పరీక్షించే విధానం ఉన్నప్పటికీ, ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఒక శాతం కంటే తక్కువ మంది మహిళలు మాత్రమే జీవితంలో ఎప్పుడైనా ఈ పరీక్ష చేయించుకున్నట్లు వెల్లడైంది. అంటే రొమ్ము క్యాన్సర్‌తో మరణించే అనేక మంది మహిళలు స్క్రీనింగ్ వ్యవస్థలోకి ప్రవేశించకపోవడమే ప్రధాన సమస్యగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం మామోగ్రఫీని చదివే ఏఐ సాధనాన్ని ప్రవేశపెట్టడం ఎంతవరకు ప్రయోజనకరమన్న ప్రశ్న తలెత్తుతోంది. అలాగే మామోగ్రఫీ పరీక్షల నిర్వహణకు అయ్యే ఖర్చును కూడా ఎవరు భరిస్తారన్నది మరో ప్రశ్నగా మారుతోంది. ప్రస్తుతం ఏఐ ఆధారిత వైద్య సాధనాలను సాధారణంగా వైద్యుడికి సహాయక సాధనాలుగా పరిగణిస్తున్నారు కానీ వైద్యుడి స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసే సాధనాలుగా కాదు. దీంతో ఏఐ ఇచ్చిన ఫలితాన్ని చివరికి వైద్యుడే పరిశీలించి నివేదికపై సంతకం చేయాల్సి ఉంటుంది. ఇక్కడ ఒక సమస్య ఏర్పడుతోంది. ప్రతి ఏఐ ఫలితాన్ని వైద్యుడు మళ్లీ తనిఖీ చేయాల్సి వస్తే, ఏఐ వల్ల ఆదా కావాల్సిన సమయం పూర్తిగా ఆదా కాకుండా పోతుంది. మరోవైపు ఫలితాన్ని పరిశీలించకుండా వైద్యుడు సంతకం చేస్తే, తాను ధ్రువీకరించని సమాచారానికి చట్టపరమైన బాధ్యత వహించాల్సి వస్తుంది.

### రేడియాలజిస్టులపై పెరుగుతున్న ఒత్తిడి..

సీటీ, ఎంఆర్ఐ వంటి పరీక్షల సంఖ్య పెరుగుతున్న కొద్దీ వాటిని విశ్లేషించే బాధ్యత కూడా రేడియాలజిస్టులపై పెరుగుతోంది. ఈ పరీక్షల్లో రోగికి సంబంధించిన అసలు సమస్య కాకుండా అనుకోకుండా కనిపించే చిన్న చిన్న అసాధారణతలు కూడా బయటపడుతుంటాయి. అవి ప్రమాదకరం కావని నిర్ధారించేందుకు కూడా వైద్యులు అదనపు పరీక్షలు చేయాల్సి వస్తుంది. అయితే ఇలాంటి పెరుగుతున్న పనిభారంపై ఏఐ సాధనాలు శిక్షణ పొందిన రేడియాలజిస్టులపై కలిగించే ప్రభావానికి సంబంధించిన భారతీయ అధ్యయనాలు పరిమితంగా ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అనేక ఏఐ ఉత్పత్తులు ఛాతీ ఎక్స్‌రేల చుట్టూనే ఎక్కువగా కనిపించడానికి వాణిజ్య కారణాలు కూడా ఉన్నాయి. పెద్ద సంఖ్యలో లేబుల్ చేసిన ఛాతీ ఎక్స్‌రే చిత్రాలు ప్రజలకు అందుబాటులో ఉండడంతో, వాటితో ఏఐ నమూనాలకు శిక్షణ ఇవ్వడం సులభంగా ఉంటుంది. కొన్ని నెలల్లోనే ఒక మంచి నమూనాను అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న ఉత్పత్తులతో సమానమైన పనితీరు చూపిస్తే నియంత్రణ అనుమతులు పొందడం కూడా సులభంగా ఉంటుంది. దీంతో వాణిజ్య ప్రయోజనాలు నిజంగా వైద్య రంగానికి అత్యవసరంగా అవసరమైన సాధనాల అభివృద్ధితో ఎల్లప్పుడూ సరిపోలవు.

### వ్యయాన్ని ఎవరు భరిస్తారు..

ఆరోగ్య రంగంలో ఏఐని ఉపయోగించడానికి ప్రారంభ కొనుగోలు ఖర్చుతోపాటు నిరంతరం అయ్యే వ్యయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సాధనానికి చందా రుసుము, రోగుల చిత్రాలను భద్రపరిచే నిల్వ వ్యవస్థ, నిరంతర సేవలు, సాఫ్ట్‌వేర్ సంస్కరణల నిర్వహణ, సాంకేతిక సహాయం వంటి వాటికి నిరంతరం ఖర్చు అవుతుంది. ఈ వ్యయాన్ని చివరికి ఎవరు భరిస్తారన్నది స్పష్టంగా ఉండాలి. అమెరికాలో కూడా రేడియాలజీ ఏఐ సాధనాలకు చెల్లింపుల విధానం ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. అనుమతి పొందిన వందలాది సాధనాల్లో కొద్ది వాటికే ప్రత్యేకమైన చెల్లింపు విధానం అందుబాటులో ఉంది్రూాంఎష్ట్రశీశ్రీశీస్త్రఎ

### మరింత జాగ్రత్తగా ఉండాల్సిందే..

ఏఐ పనితీరుపై ప్రచారంలో కనిపించే వాదనలతో పోలిస్తే ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వైద్య ఆధారాలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాయి. యునైటెడ్ కింగ్‌డమ్ స్క్రీనింగ్ కమిటీ కోసం నిర్వహించిన ఒక సమీక్షలో నిజమైన స్క్రీనింగ్ పరిస్థితుల్లో ఏఐ కచ్చితత్వాన్ని అంచనా వేసిన ముందస్తు అధ్యయనాలు కనిపించలేదని పేర్కొంది. 36 ఏఐ వ్యవస్థలను రేడియాలజిస్టుల నిర్ణయాలతో పోల్చినప్పుడు 34 వ్యవస్థలు ఒక్క రేడియాలజిస్టుతో పోలిస్తే తక్కువ కచ్చితత్వాన్ని చూపించాయి. అలాగే ఇద్దరు రేడియాలజిస్టులు కలిసి చదివిన ఫలితంతో పోలిస్తే అన్ని వ్యవస్థల పనితీరు తక్కువగా ఉన్నట్లు సమీక్ష వెల్లడించింది. రేడియేషన్ క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన ఏఐ వ్యవస్థల విషయంలోనూ ఆధారాలు పరిమితంగానే ఉన్నాయి. అందువల్ల ఆసుపత్రులు ఏఐ ఆధారిత సాధనాలను కొనుగోలు చేసే ముందు కొన్ని కీలక ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. ఆ సాధనాన్ని పరీక్షించిన రోగుల సమూహం ఎవరు? ఏఐ ఫలితాలను మానవులు ఇచ్చిన అంచనాలతో పోల్చారా, లేక రోగికి వాస్తవంగా జరిగిన ఫలితాలతో పోల్చారా? ఆసుపత్రి ఉపయోగిం చబోయే స్థాయిలో ఆ సాధనం ప్రత్యేకత ఎంత ఉంది? ఏఐ ఇచ్చిన ఫలితాలను ఎవరు పరిశీలిస్తారు? ఫలితం తప్పుగా వచ్చినప్పుడు దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? సాధనాన్ని వ్యవస్థలో అనుసంధానం చేయడం, సమాచారాన్ని నిల్వ చేయడం, సాంకేతిక సహాయం పొందడం వంటి అన్ని ఖర్చులను కలిపితే దాని నిర్వహణకు ఎంత వ్యయం అవుతుంది? వంటి ప్రశ్నలను పరిశీలించాలి .

# సూరి, సుహాస్‌ల యాక్షన్ డ్రామా ఎలా ఉంది?




టాలెంటెడ్ నటుడు సూరి, తెలుగు యువ నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'. మాథిమారన్ పుగలేంది దర్శకత్వంలో సముద్రం, పడవల రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి ఎల్‌రెడ్ కుమార్ నిర్మాతగా వ్యవహరించగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. మహిమ నంబియార్ కథనాయికగా నటించగా, సత్యరాజ్, మిథున్, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం.

### కథ

సముద్రంలో చేపల వేటలోనూ, పడవ పందాల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జాలరి ముత్తుకాళి (సూరి). కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల తన గ్రామానికి, ప్రజలకు దూరంగా ఉంటూ వస్తాడు. అయితే స్థానిక మత్స్యకారులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యను పరిష్కరించడానికి కాళి మళ్ళీ రంగంలోకి దిగుతాడు. ఈ క్రమంలో అతని చిరకాల ప్రత్యర్థి అయిన సట్టై పులి (సుహాస్)తో కాళికి మళ్ళీ పోరు మొదలవుతుంది. వీరిద్దరి మధ్య పడవ పందాలు ఎంతటి ఉత్కంఠకు దారితీశాయి? అసలు కాళి తన వాళ్లను ఎందుకు విడిచిపెట్టాల్సి వచ్చింది? ఈ పోరులో చివరికి విజయం ఎవరిని వరించింది? అనేదే ఈ చిత్ర అసలు కథ.

### విశ్లేషణ

సముద్రం నేపథ్యంలో సాగే పడవ పందాలు, స్నేహం, పగ, ప్రతీకారాల సమ్మిళితంగా ఈ సినిమా తెరకెక్కింది. ఇలాంటి ఒక ప్రత్యేకమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా బ్యాక్‌డ్రాప్ తెలుగు తెరపై కొత్త అనుభూతిని ఇస్తుంది. సినిమా ప్రారంభ సన్నివేశాలు మరియు ఒక పాత్రపై జరిగే దాడి చుట్టూ తిరిగే సీన్స్ మంచి సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తాయి. కథ కళింగపట్నానికి షిఫ్ట్ అయ్యాక ప్రథమార్ధంలో కథనం కాస్త నెమ్మదిగా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు సాగదీతగా అనిపించడం వల్ల ఇంటర్వెల్ వరకు ప్రేక్షకుడు కొంచెం సహనం వహించాల్సి వస్తుంది. కానీ, ద్వితీయార్థం (గావషీశీఅఎ ఝఖ్రీట) సినిమాను పూర్తిగా నిలబెట్టింది. కాళి గతం, పులితో ఉన్న స్నేహ బంధం, కోచ్‌గా సత్యరాజ్ ఎంట్రీ వంటి అంశాలు డ్రామాను రక్తికట్టించాయి. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే పడవ పోటీలు సీటు అంచున కూర్చునేలా చేస్తూ అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతాయి.

### నటీనటులు

సూరి ముత్తుకాళి పాత్రలో ఒదిగిపోయారు. ఎలాంటి హంగులు లేకుండా, కేవలం తన సహజమైన నటనతో పాత్రకు పూర్తి ప్రాణం పోశారు. రియలిస్టిక్ యాక్టింగ్‌తో మెప్పించారు. సుహాస్ సాట్టై పులి పాత్రలో సరికొత్త కోణంలో కనిపించారు. విలనిజంతో పాటు విభిన్న వేరియేషన్స్ చూపిస్తూ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. సత్యరాజ్ కోచ్ పాత్రలో తన అనుభవాన్ని పూర్తిగా రంగరించి జీవించారు. మహిమ నంబియార్ తో పాటు మిగిలిన నటీనటులు తమ పరిధి మేరకు చక్కటి అభినయాన్ని ప్రదర్శించారు.కొత్త సినిమాలు చూడండి

### సాంకేతికంగా

జీవీ ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి పెద్ద ఎస్సెట్. ముఖ్యంగా పడవ పోటీల సమయంలో వచ్చే మ్యూజిక్ గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. సినిమాటోగ్రఫీ ఎస్.ఆర్. కతిర్ కెమెరా పనితనం చాలా నేచురల్‌గా ఉంది. సముద్రపు అందాలను, పడవ పోటీలను తెరపై కళ్లకు కట్టినట్లు చూపించారు. దర్శకుడు మాథిమారన్ పుగలేంది ఎంచుకున్న పాయింట్ బాగుంది. ఫస్టాఫ్‌లో స్క్రీన్ ప్లే విషయంలో కొంత తడబడినప్పటికీ, సెకండాఫ్‌ను మరియు ఎమోషన్స్‌ను డీల్ చేసిన విధానం ప్రశంసనీయం.

### ప్లస్ పాయింట్లు

సముద్రంలో సాగే పడవ పోటీల నేపథ్యం
ద్వితీయార్థంలో వచ్చే బలమైన భావోద్వేగాలు
సూరి, సుహాస్ నటన
నేపథ్య సంగీతం మరియు విజువల్స్

### మైనస్ పాయింట్లు

ప్రథమార్థంలో నెమ్మదైన కథనం
రొటీన్‌గా అనిపించే కొన్ని సంఘర్షణ సన్నివేశాలుయాక్షన్ సినిమాలు స్ట్రీమ్ చేయండి
చివరిగా ఫస్ట్ హాఫ్ కొంచెం నెమ్మదిగా ఉన్నప్పటికీ.. సెకండాఫ్‌లో వచ్చే పడవ పోటీలు, ఎమోషనల్ డ్రామా సినిమాను మంచి అనుభూతిని మిగిలేలా చేస్తాయి. సరికొత్త బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ యాక్షన్ డ్రామాను వీకెండ్‌లో ఒకసారి హ్యాపీగా చూడవచ్చు.

# 'బేబీ' జోడీ హిట్ కొట్టిందా?

'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలిసి చేసిన సినిమా కావడం, '౹90౦' వెబ్ సిరీస్‌తో బుల్లితెరపై హిట్ కొట్టిన ఆదిత్య హాసన్ వెండితెరపై అడుగు పెట్టడం, వరుస విజయాలు అందుకుంటున్న నాగవంశీ నిర్మాణంలో రావడం.. ఇలా అంతా సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో మంచి క్రేజ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్'. మరి ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచింది? బేబీ జోడీ మరో హిట్ కొట్టిందా? రివ్యూలో చూద్దాం.



### కథ:

ఆదిత్య (ఆనంద్ దేవరకొండ) వనపర్తిలో డిగ్రీ పూర్తి చేసి సినిమా దర్శకుడు కావాలని షార్ట్ ఫిలిమ్స్ చేస్తుంటాడు. సినీ పరిశ్రమ అంటేనే రిస్క్ అని భావించిన తండ్రి చంద్రశేఖర్ (శివాజీ) ఆదిత్యని చదువుల కోసం లండన్ పంపిస్తాడు. అక్కడ కడలి (వైష్ణవి చైతన్య) పరిచయం అవుతుంది. ఆ పరిచయం ప్రేమగా మారుతుంది. ఆ ప్రేమ ఎటు దారి తీసింది? ఆదిత్య డైరెక్టర్ అయ్యాడా? ఆదిత్య, కడలి పెళ్లి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు? అనేది మిగతా కథ.

### విశ్లేషణ:

90౦' యూనివర్స్‌కు కొనసాగింపుగా అందులో చిన్న కొడుకు పాత్ర చుట్టూ ఈ కథని రూపొందించాడు దర్శకుడు ఆదిత్య. నిజానికి చాలా మంచి ఆలోచన ఇది. 90౦ కుర్రాళ్ల ఎమోషన్స్, కెరీర్, ఆర్థిక సమస్యలు, ప్రేమ, పెళ్లి విషయంలో వారి ఆలోచనలకు అద్దం పట్టేలా ఒక యూత్‌ఫుల్ రొమాంటిక్ కథ చెప్పే ప్రయత్నం చేశాడు. కొన్ని మలయాళం సినిమాల్లో చెప్పుకోవడానికి పెద్ద కథ ఉండదు కానీ సన్నివేశాల్లో మ్యాజిక్ ఉంటుంది. దర్శకుడు ఆదిత్య ఈ సినిమా కోసం అదే దారిని అనుసరించాడు. ఇందులో చెప్పడానికి పెద్ద సంఘర్షణ ఉండదు కానీ తెరపై వచ్చే సన్నివేశాలు మాత్రం కాలక్షేపాన్ని ఇస్తాయి.

ఆదిత్య షార్ట్ ఫిలిమ్స్, స్నేహితులు, ఫ్యామిలీ మూమెంట్స్‌తో కథ చాలా కూల్‌గా మొదలవుతుంది. లండన్‌కి షిఫ్ట్ అయిన తర్వాత వచ్చిన ప్రేమకథలో హీరోయిన్ క్యారెక్టరైజేషన్ ఆసక్తి కలిగిస్తుంది. ఈ ప్రేమకథ చాలా మోడ్రన్‌గా ఉంటుంది. ఈ ప్రేమకథలో సమాజంలోని కులాల పట్టింపులను కూడా ప్రస్తావించారు. కానీ అది సెన్సార్ కావడంతో అందులోని ఎమోషన్ ఆడియన్స్‌కి సరిగ్గా రిజిస్టర్ అవ్వదు.

సెకండ్ హాఫ్‌లో ప్రేమకథ మెల్లమెల్లగా బాధ్యతలు, కెరీర్ భయాల చుట్టూ నడుస్తుంది. ఈ క్రమంలో వచ్చే భావోద్వేగాల్లో నిజాయితీ కనిపిస్తుంది. ఈ కథని హీరోయిక్‌గా చెప్పొచ్చు కానీ దర్శకుడు రియాలిటీ చెక్‌కి ప్రాధాన్యత ఇచ్చాడు. నిజ జీవితంలో కెరీర్, ప్రేమ, పెళ్లి లాంటి నిర్ణయాలు ఎంత జాగ్రత్తగా తీసుకోవాలో ఈ ప్రేమకథతో చూపించే ప్రయత్నం బావుంది. కాకపోతే ఇది ఫస్ట్ సెమిస్టర్ మాత్రమే. కథని సగంలోనే ఉంచారు. దీంతో అసంపూర్ణమైన కథని చూశామా అనే ఫీలింగ్ సహజంగానే కలుగుతుంది.

### నటీనటుల నటన:

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జోడీ చూడముచ్చటగా ఉంది. ఆనంద్ దేవరకొండ పాత్రలో ఒదిగిపోయాడు. ఆ పాత్రలో అమాయకత్వం, భయం, కెరీర్ పట్ల ఉన్న బాధ్యత, ఫ్యామిలీ ఎమోషన్ అన్నీ చక్కగా పలికించాడు. వైష్ణవి మోడ్రన్ అమ్మాయిలా కనిపించింది. తన లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ బావుంది. శివాజీ, వాసుకి పాత్రల్లో ఎమోషన్ వర్కవుట్ అయ్యింది. దర్శకుడు కళ్యాణ్ శంకర్ ఓ పాత్రలో నవ్వించాడు.

### టెక్నికల్‌గా:

హెషామ్ పాటలు, నేపథ్య సంగీతం ఫీల్‌గుడ్ వైబ్ క్రియేట్ చేశాయి. నిర్మాణం ఉన్నతంగా ఉంది. లండన్ విజువల్స్ ప్రేమకథకి కలర్‌ఫుల్ టోన్ యాడ్ చేశాయి. దర్శకుడు కథ కంటే సన్నివేశాలపై ఎక్కువ దృష్టి పెట్టాడు. తను రాసిన డైలాగ్స్ కూడా క్యాచీగా ఉన్నాయి.

# భారత క్రికెట్‌లో వింటేజ్ వైబ్స్..
## వైభవ్, ఇషాన్‌ల 1980 లుక్ చూశారా..!

ఇప్పుడు ఎవరి వాట్సాప్ స్టేటస్ చూసినా, డీపీ చూసినా 1980 కాలం నాటి ఫొటోలే కనిపిస్తున్నాయి. ఆ రోజుల్లో తాము ఎలా ఉండేవాళ్లమో చూసుకొని తెగ మురిసిపోతున్నారంతా. సినిమా స్టార్లు, సెలబ్రిటీలు, సామన్య ప్రజలే కాదండోయ్.. భారత క్రికెటర్లు సైతం ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. టీ20 సారథి శ్రేయాస్ అయ్యర్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ నుంచి.. యువకెరటం వైభవ్ సూర్యవంశీలు తమ వ అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన స్క్వాడ్‌లోని సభ్యులు తమ ఫొటోలకు వింటేజ్ లుక్ ఇచ్చి థ్రిల్ అయ్యారు.కొత్త సినిమాలు చూడండి సోషల్ మీడియాలో ఈమధ్య ట్రెండీగా మారిన 1980 లుక్ ఫొటోలు హల్‌చల్ చేస్తున్నాయి. ప్రతిఒక్కరు తమ ఫొటోలు అప్‌లోడ్ చేసి అప్పట్లో తాము ఎలా ఉండేవాళ్లమో చూసి సంబురపడిపోతున్నారు. భారత క్రికెటర్లు సైతం ఈ ట్రెండ్‌ను అనుసరించారు. అఫ్గనిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు సరదాగా 1980 కాలంలోకి వెళ్లిపోయారు. తమ ఫొటోలను అప్‌లోడ్ చేసి.. అప్పట్లో తమ రూపాన్ని చూసుకొని వామ్.. నేను ఇలా ఉంటానా? అని ఒకింత షాకయ్యారు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, నితీవ్ రెడ్డిలు 'ఈ ట్రెండ్ భలేగుంది' అని మురిసిపోయారు. టీమిండియా సభ్యుల ఈ సందడిని వీడియో తీసి.. ఎక్స్‌లో పంచుకుంది బీసీసీఐ.

# 'మెస్సి -- లవ్ ఫ్రమ్ ఇండియా'.. స్కూల్ పిల్లల చేతుల మీదుగా ఫస్ట్ లుక్ అండ్ గ్లింప్స్ లాంచ్



ప్రముఖ నటుడు ఆంటోని వర్గీస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వైవిధ్యమైన చిత్రం 'మెస్సి -- లవ్ ఫ్రమ్ ఇండియా'. ధామా టేల్స్ పతాకంపై ఆకర్ష ఆలపాటి సమర్పణలో ఆకర్ష ఆలపాటి నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. నిఖిల్ ప్రేమ్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ గ్లింప్స్‌ను వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కొందరు పాఠశాల విద్యార్థుల చేతుల మీదుగా ప్రత్యేకంగా లాంచ్ చేశారు. పిల్లల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది.ఈ చిత్రంలో జమునా అబ్దు రెహ్మాన్, విజయన్, సైజు కురూప్, లుక్మన్ అవరణ్, అర్చన వాసుదేవ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే, ఈ సినిమాకు ఫైజ్ సిద్ధిక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, ప్రముఖ సంగీత దర్శకుడు జేమ్స్ బిజాయ్ అద్భుతమైన బాధ్యతలు అందించారు. నౌఫల్ అబ్దుల్లా ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించగా, అశోక్ మల్లికార్జున వీఎఫ్ఎక్స్ వర్క్స్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ఆకర్ష ఆలపాటి మాట్లాడుతూ.. తాము చిన్నతనం నుండి సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగుతున్నామని, చిన్నవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ మలయాళ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. పీవీఆర్ ఉదయ్, వెంకట్ మంచి తదితరులు తమకు చక్కటి సహకారం అందించారని గుర్తుచేసుకున్నారు. బాలల దినోత్సవ కానుకగా నవంబర్ 14న ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. తెలుగు ప్రేక్షకులు తమ చిత్రాన్ని ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అరవింద్ బత్తిని మాట్లాడుతూ.. తమ చిత్రానికి మీడియా మరియు శ్రేయోభిలాషుల నుండి లభిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అతిథిగా విచ్చేసిన అర్జున్ మాట్లాడుతూ.. ధామా టేల్స్ బేనర్ ద్వారా వస్తున్న ఈ ప్రాజెక్ట్ నూతన ప్రతిభను ప్రోత్సహించేలా ఉంటుందని ప్రశంసించారు. ఫుట్‌బాల్ ఆటగాడు ఎంత బాగా ఆడతాడో, ఈ సినిమా కూడా ప్రేక్షకులను అంతగా అలరిస్తుందని అన్నారు. నవంబర్ 14న విడుదల కానున్న ఈ విభిన్న కథాచిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# రూ. 2 కోట్ల బడ్జెట్‌తో వచ్చి రూ. 200 కోట్లు కొల్లగొట్టిన 'హనుమాన్ అంశ్'!



భక్తి ప్రధానాంశంగా తెరకెక్కిన చిన్న సినిమా 'హనుమాన్ అంశ్' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం మరియు బోధనల ఆధారంగా కేవలం రూ. 2 కోట్ల అతి తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం, ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రూ. 200 కోట్ల కలెక్షన్ల మైలురాయిని దాటి సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన తొలి రోజు కేవలం రూ. 10 లక్షలతో ప్రారంభమైన ఈ సినిమా, మౌత్ టాక్ ద్వారా అద్భుతంగా పుంజుకుంది. ఆ తర్వాత క్రమంగా వసూళ్లు పెంచుకుంటూ పోయి బడ్జెట్‌కు దాదాపు 100 రెట్లు లాభాలను ఆర్జించి, తక్కువ బడ్జెట్‌తో వచ్చి ఈ స్థాయి రికార్డు సృష్టించిన అత్యంత చిన్న భారతీయ చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాల మధ్య విడుదలైన 'మిర్జాపూర్: ది మూవీ' మరియు అక్షయ్ కుమార్, సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్న 'హైవాన్' వంటి పెద్ద చిత్రాలను సైతం ఈ సినిమా కలెక్షన్ల పరంగా వెనక్కి నెట్టడం విశేషం. ఆరు వారాలు పూర్తి చేసుకున్నప్పటికీ థియేటర్లలో ఈ చిత్రానికి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో షోభినవ్ సత్య ప్రధాన పాత్రలో నటించారు. తల్లి మరణం తర్వాత జీవితం, మరణం గురించిన నిజాలను వెతుకుంటూ ఉత్తర భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం సాగించి, చివరికి ప్రముఖ సన్యాసి నీమ్ కరోలీ బాబాగా మారిన ఒక యువకుడి హృద్యమైన ప్రయాణమే ఈ చిత్ర కథాంశం.

# ఏడుగురు మహిళల విభిన్న ప్రయాణం.. ఆకట్టుకుంటున్న 'హ్యాపీ జర్నీ' ట్రైలర్!

భిన్నమైన మనస్తత్వాలు కలిగిన కొంతమంది మహిళలు ఒకే ట్రిప్‌కు వెళ్తే ఎలాంటి సరదా సంఘటనలు, ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయనే విభిన్న కథాంశంతో వస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలయ్యి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ సీనియర్ నటి అన్నపూర్ణ, ఆమని, ప్రముఖ యాంకర్ ఝాన్సీలతో పాటు వంశీ, పాయల్ రాధాకృష్ణ, సునయన, రవి శివతేజ, జినీష అలిశెట్టి, రూప శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.వివిధ తరాలకు చెందిన ఏడుగురు మహిళలు యూరప్ ట్రిప్ నేపథ్యంలో సాగే ప్రయాణమే ఈ సినిమా ప్రధాన కథాంశం. మొదట్లో భిన్నమైన అభిప్రాయాల కారణంగా వారి మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు, సరదా సంభాషణలు, ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ప్రయాణాన్ని ఎలా సాగించారనే భావోద్వేగపూరిత అంశాలతో ట్రైలర్‌నుచాలా ఆసక్తికరంగా కట్ చేశారు.

# అభిషేక్, ఇషాన్ మెరుపులు..

## తొలి టీ20లో భారత్ జయభేరి..!




స్వదేశంలో అఫ్గనిస్థాన్‌తో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో భారత జట్టు జయభేరి మోగించింది. ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో అర్ష్‌దీప్ సింగ్(3-19) ధాటికి కాబూలీ బ్యాటర్లు చేతులెత్తేయగా.. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ(82) అర్ధ శతకంతో విరుచుకుపడ్డాడు. అతడికి ఇషాన్ కిషన్(42) తోడవ్వగా టీమిండియా స్కోర్ పరుగులు తీసింది. ధనాధన్ ఆడిన ఈ ద్వయం ఔటయ్యాక.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(8 నాటౌట్), తిలక్ వర్మ(3 నాటౌట్)లు లాంఛనం ముగించారు. ఏడు వికెట్ల విజయంతో సిరీస్‌లో బోణీ కొట్టింది భారత్.

ఇటీవల వరసగా రెండు టీ20 సిరీస్‌లు కోల్పోయిన భారత జట్టు స్వదేశంలో పంజా విసిరింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌ల నుంచి తేరుకున్న టీమిండియా మూడు టీ20ల సిరీస్ తొలి మ్యాచ్‌లో అఫ్గనిస్థాన్‌ను చిత్తు చేసింది. 157 పరుగుల ఛేదనలో శుభారంభం లభించకున్నా అభిషేక్ శర్మ(82) అర్ధ శతకంతో మెరిశాడు. సంజూ శాంసన్(82) ఔటయ్యాక ఇసాన్ కిషన్(42) జతగా అఫ్గన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇషాన్ సైతం బ్యాట్ ఝులిపించగా లక్ష్యం కరుగుతూ వచ్చింది. జట్టు స్కోర్ 139 వద్ద అభిషేక్ ఔటైనా.. ఇషాన్ ఉతికేశాడు. అర్ధ శతకానికి చేరువైన అతడిని వెనక్కి పంపినా అప్పటికే టీమిండియా విజయం ఖాయమైంది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(8 నాటౌట్), తిలక్ వర్మ(3 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా చూసుకోగా 13.4 ఓవర్లోనే భారత్ గెలుపొందింది.




### ఒమర్‌జాయ్ ఒక్కడే

టాస్ ఓడిన అఫ్గనిస్థాన్‌ను మొదటి ఓవర్లోనే వికెట్ తీసి బుమ్రా దెబ్బకొట్టాడు. పునరాగమనం మ్యాచ్‌లో తన తడాఖా చూపిస్తూ ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్(0)ను అతడు డకౌట్ చేశాడు. కాసేపటికే కెప్టన్ ఇబ్రహీం జద్రాన్(11) రనౌట య్యాడు. ఆపై అర్ష్‌దీప్ సింగ్(3-19) విజృంభణలో కాబూలీ బ్యాటింగ్ యూనిట్ తడబడింది. ఓవైపు వికెట్లు పడుతున్నా.. అజ్మతుల్లా ఒమర్‌జాయ్(64), మొహమ్మద్ నబీ(33)లు బాధ్య తగా ఆడారు. వీరిద్దరి పోరాటంతో జద్రాన్ బృందం నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేయగలిగింది.

# సగర్వంగా ఎనిమిదో టైటిల్ ముద్దాడిన భారత్..

### ఫైనల్లో చిత్తైన శ్రీలంక..

మహిళల ఆసియా కప్‌ను ఎనిమిదోసారి ముద్దాడింది భారత జట్టు. అజేయంగా ఫైనల్ చేరిన టీమిండియా ఏకపక్ష పోరు లో శ్రీలంకను చిత్తుగా ఓడించింది. దెబ్బకు దెబ్బ అన్నట్టుగా గత సీజన్‌లో ఎదురై ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. మెరుపు బ్యాటింగ్‌తో లంక బౌలర్లను హడలెత్తించిన ఓపెనర్లు షఫాలీ వర్మ(68), స్మృతి మంధాన(59) అర్ధ శతకాలతో భారీ స్కోరందించగా.. ఆపై శ్రీచరణి(4-20) తిప్పేసింది. బంతితోనూ షఫాలీ ఓ చేయి వేయగా వరసగా రెండో టైటిల్ సాధించాలనుకున్న డిఫెండింగ్ ఛాంపియన్ కల చెదిరింది.

నిరుడు స్వదేశంలో వన్డే ప్రపంచకప్ విజేతగా చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు ఆసియా కప్‌ను ఒడిసిపట్టింది. రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా. దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో శ్రీలంకను ఓడించిన భారత్ తమకు తిరుగులేదని చాటింది. 184 పరుగుల ఛేదను డిఫెండింగ్ ఛాంపియన్‌ను 110 పరుగులకే పరిమితం చేసిన ఇండియా 72 రన్స్ తేడాతో గెలిచింది. రెండేళ్ల క్రితం టైటిల్ పోరులో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది.






### దీప్తి, చరణి మ్యాజిక్

భారీ ఛేదనలో శ్రీలంకకు తొలి ఓవర్లోనే షాకిస్తూ ఓపెనర్ దులానీ(0)ని క్లీన్ బౌల్డ్ చేసింది క్రాంతి. ఆపై క్రాంతి, నందినిలు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో లంక కెప్టెన్ చమరి ఆటపట్టు(36), విష్మీ గుణరత్నే(30)లు తడబడ్డారు. పవర్ ప్లేలో లంక 31 రన్స్ చేసిందంతే. కాస్త కుదురుకున్నాక భారీ షాట్లతో భయపెట్టిన ఆటపట్టును దీప్తి శర్మ బోల్తా కొట్టించింది.దీప్తి సంధించిన బంతిని ఆడేందుకు క్రీజును వదిలిని లంక కెప్టెన్ అంచనా తప్పింది. అంతే.. బంతిని అందుకున్న రీచా ఘోష్ రెప్పపాటులో స్టంపింగ్ చేసింది. అదే ఓవర్లో గుణరత్నేసైతం బౌల్డవ్వగా లంక మూడో వికెట్ కోల్పోయింది. అక్కడ నుంచి లంక స్కోర్ వేగం తగ్గింది. నీలాక్షిక సిల్వ(22) దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా.. శ్రీ చరణి(4-20) ఒకే ఓవర్లో రెండు వికెట్లతో లంక ఆశలపై నీళ్లు చల్లింది. ఎనిమిదోసారి ఆసియా కప్‌ను అందుకుంది టీమిండియా.








### షఫాలీ, మంధాన దూకుడు

ఫైనల్లో భారత ఓపెనర్లు చితక్కొట్టారు. ఎనిమిదో టైటిల్ లక్ష్యంగా టీమిండియాకు శుభారంభమిస్తూ.. ఇన్నింగ్స్ మొదటి బంతినే స్మృతి మంధాన(59) బౌండరీకి తరలించగా.. ఆ తర్వాత కవిశ దిల్హరి ఓవర్లో షఫాలీ వర్మ(68) రెండు ఫోర్లతో చెలరేగింది. వీరిద్దరి విధ్వంసంతో పవర్ ప్లేలోనే వికెట్ పడకుండా టీమిండియా 57 పరుగులు చేసింది. కాసేపటికే కవిశ ఓవర్లో బౌండరీతో అర్ధశతకం అందుకుంది షఫాలీ. 24 బంతుల్లోనే 8 ఫోర్లు, రెండు సిక్సర్లతో టీ20ల్లో 21వ ఫిఫ్టీ సాధించింది తను.లంక బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడిన ఈ జోడీ 129 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది.షఫాలీ వర్మ(68), మంధాన(59)
ప్రబోధ ఓవర్లో షఫాలి వెనుదిరిగాక.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(14)తో సమన్వయం లోపంతో మంధాన రనౌటైంది. అనంతరం హర్మన్‌ప్రీత్ జతగా రీచా ఘోష్(17) ఉతికేసింది. ఓవర్లో 6, 4 తో రెచ్చిపోయింది రీచా. అయితే. ధాటిగా ఆడే క్రమంలో ఇద్దరూ త్వరగా ఔటయ్యారు. ఆఖర్లో కమలిని(15 నాటౌట్), భారతి పుల్‌మాలి(2)లు రాణించగా.. 20వ ఓవర్లో 16 రన్స్ వచ్చాయి. ఫలితంగా వెంటవెంటనే ముగ్గురు ఔటైనా టీమిండియా 5 వికెట్ల నష్టానికి పరుగులు చేసింది.

## పంత్ మనస్తత్వం పిల్లోడి మాదిరి.. త్వరలోనే కలిసి డిన్నర్ చేస్తాం..!



ఐపీఎల్ జట్టు యజమానుల్లో లక్నో సూపర్ జెయింట్స్ బాస్ సంజీవ్ గొయెంకా మిగతా వాళ్లలా కాదని తెలిసిందే. మ్యాచ్ సమయంలోనే కెప్టెన్లపై నోరు పారేసుకొని వార్తల్లో నిలిచే ఆయన తాజా ఇంటర్వ్యూలో రిషభ్ పంత్ (=అంష్ఘుఎష్ట్రఖుత్) గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పంతొమ్మిదో సీజన్ అనంతరం పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్(ఐవశ్రీష్ట్రఱ ఝుజూఞఙ్ఖశ్రీం)కు ఇచ్చేయడంపై విమర్శలు వచ్చినా.. మంచి వాతావరణంలోనే ఆ నిర్ణయం తీసుకున్నామని గొయెంకా తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలో ఒకటైన లక్నో సూపర్ జెయింట్స్ టైటిల్ కోసం నిరీక్షిస్తోంది. కెప్టెన్లను మారుస్తున్నా.. లోగో, జెర్సీ రంగు మార్చినా ఆ జట్టు కథ మారలేదు. ఈ నేపథ్యంలో 19వ సీజన్ సారథి రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇచ్చేసింది లక్నో. వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్ వేటలో ఉన్న ఎల్ఎస్జీ యజమాని సంజీవ్ గొయెంకా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంత్ గురించి కొన్ని విషయాలు చెప్పాడు.

'పంత్ అంటే నాకు చాలా ఇష్టం. అతడు అమాయకుడు. అతడి మనస్తత్వం చిన్న పిల్లోడి మాదిరిగా ఉంటుంది. 19వ సీజన్ తర్వాత అతడిని ఢిల్లీకి అప్పగించడం అనేది మంచి వాతావరణంలోనే జరిగింది. చివరిసారి మేము మాట్లాడుకున్నప్పుడు ఇదొక్కటే విషయం కాకుండా ఇతర అంశాలు చర్చించాం. ఢిల్లీ తరఫున అతడు రాణించాలని కోరుకుంటున్నా. త్వరలోనే మేమిద్దరం డిన్నర్ చేయబోతున్నాం' అని గొయెంకా వెల్లడించాడు.

### మరీ చవకగా..

ఐపీఎల్ 18వ సీజన్ మెగా వేలంలో పంత్‌ను ఏకంగా రూ.27 కోట్లకు కొన్నది లక్నో. కానీ, అతడి సారథ్యంలోనూ ఆ జట్టు నిరాశపరిచింది. పంతొమ్మిదో సీజన్‌లో అయితే మరీ చెత్త ఆటతో అట్టడుగున నిలిచింది. దాంతో.. పంత్‌పై వేటు వేసింది లక్నో. అతడు కూడా ఫ్రాంచైజీ మారాలని అనుకున్నాడు. పరస్పర ఆమోదంతో లక్నో, ఢిల్లీ మధ్య మార్పిడి ఒప్పందం జరిగింది. ఈ అగ్రిమెంట్‌లో భాగంగానే రూ.15 కోట్లకే పంత్‌ను ఢిల్లీకి ఇచ్చేసి.. కుల్దీప్ యాదవ్‌ను రూ.13.5 కోట్లకు తీసుకుంది ఎల్ఎస్జీ. మెగా వేలంలో లక్నో కొన్న ధరతో పోలిస్తే.. పంత్‌ను ఢిల్లీ చవకగానే దక్కించుకుంది.

## జూనియర్లు జయహో.. పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!




ఏహెచ్ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది.హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది.

కొరియాతో ఫైనల్లో 4-1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో, ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్ధ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్ధ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందిం ది. తద్వారా ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది.

### దుర్భేద్యమైన డిఫెన్స్‌తో

టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1-0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609